తెలంగాణ
# ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ సోమవారం 21 - 04 - 2025 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 4

# బైక్‌ను ఢీకొట్టిన ట్రాక్టర్

## అక్కడికక్కడే యువకుడు మృతి-మరొకరికి గాయాలు



ప్రజావారధి/మోత్కూరు

మోత్కూర్ మండలం అనాజిపురం-దాచారం గ్రామాల మధ్య జాతీయ రహదారిపై ఆదివారం ఎదురుగా వస్తున్న బైక్‌ను ట్రాక్టర్ ఢీకొట్టడంతో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం నిదాన్‌పురం గ్రామానికి చెందిన కాగు గణేష్ (21), సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెంపటి గ్రామానికి చెందిన పులిబచ్చల సంపత్ బైక్‌పై హైదరాబాద్ వెళుతున్నారు. అనాజిపురం-దాచారం గ్రామాల మధ్య జాతీయ రహదారిపై అనాజిపురం నుంచి ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ బైక్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో బైక్ నడుపుతున్న గణేష్ తలకు బలమైన గాయాలై తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందగా, సంపత్‌కు స్వల్ప గాయాలయ్యాయి. గణేష్ హెల్మెట్ పెట్టుకుంటే చనిపోయేవాడు కాదని, వెనుక కూర్చున్న సంపత్ హెల్మెంట్ పెట్టుకోవడంతో స్వల్ప గాయాలతో ప్రాణాల నుండి బయటపడ్డాడని స్థానికులు చెప్పారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం రామన్నపేట ఏరియా ఆస్పత్రికి తరలించి, మృతుని తల్లి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ డి.నాగరాజు తెలిపారు.

# పొడిచేడులో కల్వర్టులో పడి వ్యక్తి మృతి



ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మండలం పొడిచేడు గ్రామంలో కల్వర్టులో పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఆదివారం ఉదయం గ్రామస్తులు గమనించి పోలీసులు సమాచారమిచ్చారు. మృతుడు రాజన్న సిరిసిల్ల జిల్లా కోనారావు మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన తీపిరెడ్డి సుదర్శన్ రెడ్డి(52)గా పోలీసులు గుర్తించారు. మృతుడు సుదర్శన్ రెడ్డి బిజినెస్‌లో నష్టపోయి మద్యానికి బానిసై భార్యాపిల్లలకు దూరంగా ఉంటున్నట్టు తెలిసింది. మద్యం మత్తులోనే శనివారం రాత్రి అతను పొడిచేడు వచ్చి బస్టాప్ వద్ద పడుకున్నట్టు చెబుతున్నారు. సరిగా భోజనం చేయక, ఎండకు తిరగడంతో వడదెబ్బకు గురై మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. మృతునికి భార్య లక్ష్మీ, కొడుకు, కూతురు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం రామన్నపేట ఏరియా ఆస్పత్రికి తరలించామని, కుటుంబ సభ్యుల నుంచి ఇంకా ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ డి.నాగరాజు తెలిపారు.



పాలాభిషేకం చేస్తున్న వడ్డెర కాలనీ వాసులు

## సన్నబియ్యంతో..

# పేదోడి కడుపు నింపిన కాంగ్రెస్ ప్రభుత్వం

- సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం
- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రామచంద్రుగౌడ్

ప్రజావారధి/మోత్కూరు

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి పేదోడి కడుపు నింపిందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రుగౌడ్ అన్నారు. సన్న బియ్యం పంపిణీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని వడ్డెర కాలనీలో కాలనీవాసులు సీఎం రేవంత్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎప్పుడూ పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని, దొడ్డు బియ్యం పంపిణీతో పేదలకు ఆనందంగా లేరని గుర్తించి దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం రేవంత్‌రెడ్డి పేదలకు మేలు చేయాలని సంకల్పంతో సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టారని, సన్న బియ్యం ఇవ్వడంతో పేదలు ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పని చేస్తుందని, ప్రభుత్వం ప్రతిపక్షాలు పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, ప్రజలు తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని, పార్టీ శ్రేణులు తిప్పికొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, నాయకులు పల్లపు సమ్మయ్య, గుండు శ్రీను, కూరెళ్ల శ్రీరాములు, బందెల రవి, గొలుసుల సోమయ్య, గొలుసుల దుర్గయ్య, ఆలకుంట్ల రాజు, ఆలకుంట్ల సమ్మయ్య, పరుశురాముడు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు,

# వరంగల్ సభను విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్



ప్రజావారధి/మోత్కూరు

ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ కోరారు. మోత్కూరు మండలం అనాజిపురం గ్రామంలో బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమ పార్టీగా ప్రారంభమై 25 ఏళ్లు పూర్తి చేసుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. సభ విజయవంతం కోసం కార్యకర్తలు విస్తృత ప్రచారం చేయడంతో అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. గ్రామశాఖ అధ్యక్షుడు వల్లందాసు వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రాంపాక నాగయ్య, నాయకులు కొల్లు శంకర్, నిమ్మల సత్యనారాయణ, సంతోష్ రెడ్డి, నర్సయ్య, ఉప్పల యాదయ్య, చుక్క కృష్ణ, వెంకన్న, చంద్రమౌళి, పైళ్ల రమేష్, చుక్క వాసు తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక చట్టాలను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వం

- మే 20న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

ప్రజావారధి/మోత్కూరు

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఆదివారం సీఐటీయూ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలతో కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచే బీజేపీ పారిశ్రామికవేత్తలకు, కార్పొరేట్లకు మేలు చేసేలా ఆ చట్టాలను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. కార్మికుల 8 గంటల పని నుంచి 12 గంటల పని విధానాన్ని అమలు చేసేలా లేబర్ కోడ్లను అమల్లోకి తెస్తుందని, దీంతో కార్మికులు శ్రమ దోపిడీకి గురికావడంతో ఉద్యోగ భద్రత లేకుండా పోతుందన్నారు. ప్రధాని మోడీ సుమారు 29కి పైగా ఉన్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని తెలిపారు. బీజేపీ విధానాలను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు మే 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని, సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కూరెళ్ల నర్సింహను పరామర్శించారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగె సోములు, మోత్కూర్ మండల కన్వీనర్ సామ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎస్కె.శ్రీను, కొంగరి మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సేవారత్న అవార్డు అందుకున్న కన్నయ్య


- అవార్డు అందజేసిన హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీసెస్
- పద్మశాలీలకు నిరంతరం సేవ చేస్తా-కన్నయ్య



ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన పద్మశాలి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోచం కన్నయ్య పద్మశాలి సేవారత్న అవార్డు అందుకున్నారు. పద్మశాలి కార్మికులకు చేస్తున్న సేవలను గుర్తించి హైదరాబాద్ హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీసెస్ ఆయనకు ఈ అవార్డు ప్రకటించింది. హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఆదివారం హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో కన్నయ్యకు పద్మశాలి సేవారత్న అవార్డును ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభల ప్రెసిడెంట్ రమా సత్యనారాయణ, హ్యూమన్ ప్రొటెక్షన్ కమిటీ చైర్మన్ కొంపెల్లి సత్యనారాయణ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కన్నయ్య మాట్లాడుతూ పద్మశాలి కులానికి చేస్తున్న సేవలను గుర్తించి తనకు పద్మశాలి సేవారత్న అవార్డు అందజేసి సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తనను ఈ స్థాయికి చేర్చి అవార్డు అందుకోవడానికి కృషి చేసిన హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ నిర్వాహకులకు, యాదాద్రి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మోత్కూర్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పోచం భిక్షపతి, ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పాశికంటి శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
21 - 04 - 2025



# వరంగల్ సభకు భారీగా తరలివెళ్లాలి

## □ బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీను

ప్రజావారధి/మోత్కూరు

బీఆర్ఎస్ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్‌లో పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బహిరంగ సభకు పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లాలని బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ శ్రీను కోరారు. మోత్కూరు మున్సిపాలిటీలోని 11, 12వ వార్డుల్లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పార్టీని స్థాపించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కొనియాడారు. పార్టీని అధికారంలోకి తీసుకవచ్చి ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి కేసీఆర్ ఎనలేని కృషి చేశారన్నారు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నాయకత్వంలో కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా యువజన నాయకులు కూరెళ్ల పరమేష్, సీనియర్ నాయకులు కూరెళ్ల వీరపెద్దులు, నకిరేకంటి శ్రీను, మొరిగాల వెంకన్న, మొరిగాల శ్రీను, కనుకు రాజు, కూరెళ్ల గంగులు, మెంట ఎల్లయ్య, 12వ వార్డ్ అధ్యక్షుడు కూరెళ్ల సైదులు, కూరెళ్ల ఇంద్రశేఖర్, చుక్క అశోక్, కొమ్ము సైదులు, కూరెళ్ల రమేష్, బందెల శ్రీను, రుద్రపెల్లి గణేష్, కూరెళ్ల శ్రీశైలం, చెడిపెల్లి ఆనంద్, కూరెళ్ల నర్సింహ, కూరెళ్ల దాసు, పల్లె నవీన్, చుక్క కిషన్, కడియం స్వామి, కూరెళ్ల సతీష్, కూరెళ్ల వెంకన్న, రుద్రపెల్లి నర్సింహ, మహేష్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.





# యూత్ కాంగ్రెస్ లీడర్ వివాహానికి లీడర్లు హాజరు

యూత్ కాంగ్రెస్ మోత్కూరు పట్టణ అధ్యక్షుడు కొణతం నరేందర్‌రెడ్డి వివాహం స్థానిక ఫంక్షన్ హాల్‌లో జరగ్గా ప్రజాప్రతినిధులు, లీడర్లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి తదితర లీడర్లు కొత్త జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

-ప్రజావారధి/మోత్కూరు

